# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 02 సంచిక : 37, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 05- జూన్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## హద్దులు మీరొద్దు.. రాహుల్‌పై అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం



వాక్ స్వాతంత్ర్యానికి కూడా పరిమితులు ఉంటాయని.. సైన్యాన్ని కించపరచకూడదు

చైనాతో గాల్వాన్ ఘర్షణలపై రాహుల్ చేసిన కామెంట్స్‌ను అలహాబాద్ హైకోర్టు తప్పుబట్టింది

## జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..



- డిప్యూటీ సీఎం పవన్ ప్రశంస
- రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన 'యువగళం' పాదయాత్ర
- ఈ పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని పవన్, ఇతర మంత్రులకు అందజేసిన లోకేశ్

## భారత్ దౌత్య యుద్ధం.. మలేసియాలో పాక్ పాచిక పారలేదు..!

సంజయ్ బృందం పాల్గొనాలనుకున్న 10 కార్యక్రమాల రద్దు కోసం పాక్



ఎంబసీ మలేసియా ప్రభుత్వాన్ని కోరింది ఇస్లాం దేశాలు. భారత ప్రతినిధుల మాటలు వినకండి. ఆ దేశ బృందం కార్యక్రమాలను రద్దు చేయండి" అని అభ్యర్థించింది

## మంత్రులు దూకుడు పెంచాలి..

# జనంతో మమేకం కావాలి

### రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయి

- ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారు
- నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారు
- ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలి
- మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలి




అమరావతి: రాష్ట్రంలో ప్రమాదకర రాజకీయాలు నడుస్తున్నాయని మంత్రులతో సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో మంత్రివర్గ సమావేశం సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు నేరస్థుల్ని రాజకీయ నాయకులు కలవాలంటేనే భయపడేవారన్న చంద్రబాబు.. ఇప్పుడు నేరస్థుల్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నేరస్థులకు తాము అండగా ఉన్నామని ప్రజలకు సందేశమిస్తూ రాజకీయాల్ని ఎటు తీసుకుపోతున్నారో అర్థం కావట్లేదని దుయ్యబట్టారు. ఏడాది పరిపాలన అంతా బాగుందన్నారు. మంత్రులు మరింత సమర్థంగా పనిచేయాలని సూచించారు. ప్రజాసమస్యల పరిష్కారమే అజెండా కావాలని పిలుపునిచ్చారు. మరింత దూకుడు పెంచి ప్రజల్లో మమేకం కావాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. గత వైకాపా ప్రభుత్వంలో తప్పులు చేసిన పెద్దలు ఇంకా బయటే తిరగటం సబబు కాదని పలువురు మంత్రులు అభిప్రాయపడ్డారు. ఏ తప్పూ చేయకుండానే తెలుగుదేశం నాయకుల్ని గత ప్రభుత్వంలో జైలుకు పంపారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. మనల్ని అన్యాయంగా వేధించారని మనమూ వేధించటం సరికాదన్న చంద్రబాబు.. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై పారదర్శకంగా విచారణ జరుపుతామన్నారు. నేరం రుజువైతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. రాజకీయ కక్ష సాధింపులు మన ధోరణి కాదని.. ఈ తేడాను ప్రతి ఒక్కరూ గమనించాలని సూచించారు. పోలవరం -బనకచర్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రాజెక్టుకు నిధుల సమీకరణ జరుగుతోందని సీఎం తెలిపారు.



క్యాబినెట్ నిర్ణయాలివే..

సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం, వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, మిగతా..2లో



## ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4 అచ్చెన్నాయుడు

- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రత్యేక ప్రకటన
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడి

## జనసేన పార్టీ 100% స్ట్రైక్ రేట్ విజయానికి ఏడాది

- ఎన్డీఏ కూటమి చారిత్రక విజయానికి ఏడాది పూర్తి
- ప్రజా తీర్పుతో నిరంకుశ పాలనకు చరమగీతం పాడిన రోజు జూన్ 4: పవన్
- గత తప్పిదాలు సరిదిద్దుతూ, స్వర్ణాంధ్ర దిశగా పాలన
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధికి కృషి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి చారిత్రక విజయం సాధించి నేటికి ఏడాది పూర్తయిందని, ఈ ప్రజా తీర్పు ప్రజా చైతన్యానికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనమని జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. 2024 జూన్ 4వ తేదీ భారత రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. మిగతా..2లో

## రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు.. కాళేశ్వరం విచారణపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం



- కాళేశ్వరం విచారణ కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్ష సాధింపేనని కవిత ఆరోపణ
- కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం
- ధర్నా చౌక్‌లో నిరసన చేపట్టిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు
- ఇది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అని విమర్శ
- రైతుల సంక్షేమం కోసమే కాళేశ్వరం కట్టామని వెల్లడి

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల పథకం (కేఎల్ఐపీ)పై జరుగుతున్న విచారణను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యగా మార్చిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల మిగతా..2లో



## ఏపీలో యోగాంధ్ర 2025లో ప్రజల భాగస్వామ్యంపై ప్రధాని మోదీ స్పందన

- ఏపీలో యోగాంధ్ర కార్యక్రమాలపై మోదీ ప్రశంస
- చిత్తూరు జిల్లా పులిగుండు ట్విన్ హిల్స్‌లో యోగాంధ్ర 2025
- ఫోటోలను ఎక్స్‌లో షేర్ చేసిన కేంద్ర మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్
- కేంద్ర మంత్రి ట్వీట్ ను రీపోస్టు చేసిన ప్రధాని మోదీ

## రాష్ట్రంలోని పాడి రైతులకు కాంగ్రెస్ సర్కార్ శుభవార్త



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు దగ్గరి నుంచి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకం, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుడుతోంది. ఇప్పటికే రైతు భరోసా పథకంతో రైతులను ఆదుకుంటోంది. రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని త్వరలో 4 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే తాజాగా మిగతా..2లో

## ఇప్పటివరకూ ఒక లెక్క..

# ఇప్పటి నుంచి ఒక లెక్క




- ★ప్రజల వద్దకే భూ పరిపాలన.. తెలంగాణలో అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం..
- ★గతంలో ఉన్న ధరణి స్థానంలో నేటి భూ భారతి చట్టం తీసుకొచ్చింది
- ★ 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహన
- ★18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూభారతిని తీసుకువచ్చాం




హైదరాబాద్: భూముల రిజిస్ట్రేషన్‌లో ఇప్పటివరకూ ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క అంటోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. గతంలో ఉన్న ధరణి స్థానంలో నేటి భూ భారతి చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ సర్కార్. ఇప్పటికే 4 మండలాల్లో భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించారు. ఈ నెల 20 వరకు ప్రజల దగ్గరకే రెవెన్యూ వ్యవస్థ కదిలి వెళుతుంది. ప్రతి గ్రామంలో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు అధికారులు. ఆగస్టు 15 నాటికి ఆ సమస్యలను ఉచితంగానే పరిష్కరిస్తారు. దీని కోసం రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ట్రైనింగ్ ఇచ్చిన సర్వేయర్లతో సర్వే నిర్వహిస్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్ ప్రారంభమయింది. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని నేతలు..భూములు ఆక్రమించుకున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు భూతగాదాలు కూడా పెరిగిపోయాయని.. వాటికి సంబంధించిన వివాదాలు మిగతా..2లో

## బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద విషాదం ..

### తొక్కిసలాటలో 10మంది మృతి

### మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు

బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్ లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా మిగతా..2లో





## కవిత అంశం టీ కప్పులో తుఫాను లాంటింది

- కవిత పోరాటం.. రాజకీయ ఉనికి కోసమే
- కేటీఆర్, కవిత పంచాయతీ కాంగ్రెస్ కు అవసరం లేదు
- విచారణకు ఎవరిని పిలవాలనేది కాళేశ్వరం కమిషన్ ఇష్టం

## రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్‌కు నోటీసులు..
# కాళేశ్వరం విచారణపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని ఆమె విమర్శించారు. ఈ ప్రాజెక్టులో జరిగినట్లు చెబుతున్న ఆర్థిక అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. కేసీఆర్‌కు ఇటీవల నోటీసులు జారీ చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం అంటే... మొత్తం తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు. ఈ చర్యను నిరసిస్తూ ఈరోజు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో ఆమె నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... "ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది జవాబుదారీతనం కోసం కాదు. కేవలం రాజకీయంగా పరువు తీయడం కోసం. ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్. కేసీఆర్ ఏం తప్పు చేశారు? ఆయనకు నోటీసులు ఇస్తే, యావత్ తెలంగాణ ప్రజలకు నోటీసులు ఇచ్చినట్లే" అని ఆమె అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన ఒక పరివర్తనాత్మక కార్యక్రమంగా కాళేశ్వరం ప్రాజెక్టును కవిత పేర్కొన్నారు. 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల సొరంగాలు, 1500 కిలోమీటర్ల కాలువలతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని ఆమె గుర్తుచేశారు. "కాళేశ్వరాన్ని రైతుల సంక్షేమం, భవిష్యత్ తరాల కోసం నిర్మించారు కానీ, రాజకీయాల కోసం కాదు. ఈరోజు, ఈ అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ పోరాడి సాధించుకున్న ప్రగతిని నాశనం చేస్తోంది. ఎలాంటి కక్ష సాధింపు చర్యలు తీసుకున్నా, ఏ ప్రభుత్వం కూడా కేసీఆర్ వారసత్వాన్ని తగ్గించలేదు" అని కవిత పేర్కొన్నారు. నిజం కచ్చితంగా బయటకొస్తుందని, తెలంగాణ ప్రజలకు నిజంగా ఎవరు సేవ చేశారో చరిత్ర గుర్తుంచుకుంటుందని ఆమె తెలిపారు. గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులను కాపాడాలని డిమాండ్ చేసిన కవిత, కాంగ్రెస్, బీజేపీలు సాగునీరు, రాష్ట్ర సంక్షేమం విషయంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇది కాంగ్రెస్ చేస్తున్న ఒక ప్రణాళికాబద్ధమైన రాజకీయ కుట్ర అని ఆమె విమర్శించారు. కాగా, కేసీఆర్‌తో పాటు మరో ఇద్దరు మాజీ మంత్రులకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

## మంత్రులు దూకుడు పెంచాలి..
# జనంతో మమేకం కావాలి

మొదటి పేజి తరువాయి



వివిధ సంస్థలకు చేసిన భూ కేటాయింపులు, రాయతీల కల్పనకు క్యాబినెట్ ఆమోదం, రక్షితనీటి సరఫరాకు శ్రీకాకుళంలో రూ.5.75 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండ్‌కు ఆమోదం, కుప్పంలో రూ.8.22 కోట్లు వయబిలిటి గ్యాప్‌ఫండ్ విడుదలకు ఆమోదం, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదలకే కేబినెట్ ఆమోదం. 1 ఫిబ్రవరి 2025 నాటికి అర్హులైన 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు, 248 మంది కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పించే ప్రతిపాదనకు ఆమోదం, వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మారుస్తూ తెచ్చిన జీవోకు కేబినెట్ ఆమోదం, పోలీసు అకాడమీకి అదనంగా 94.45 ఎకరాలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం, మహిళలు రాత్రిపూట కూడా పనిచేసే చట్టసవరణకు ఆమోదం. రాత్రిపూట పనిచేసే మహిళలకు భద్రత, రవాణా సౌకర్యం కల్పించాలి.

## ఏపీలో యోగాంధ్ర 2025లో
# ప్రజల భాగస్వామ్యంపై ప్రధాని మోదీ స్పందన

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న విషయం విదితమే. రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. యోగాంధ్రలో భాగంగా నిత్యం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వాములవుతున్నారు. యోగాంధ్రలో భాగంగా చిత్తూరు సమీపంలోని యోగాంధ్రలో భాగంగా చిత్తూరు సమీపంలోని పులిగుండు ట్విన్ హిల్స్‌లో దాదాపు రెండు వేల మందికి పైగా ఔత్సాహికులు పాల్గొన్నారు. వీరు యోగాసనాలు వేస్తున్న ఫోటోలను కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో షేర్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ ట్వీట్‌ను రీ-పోస్ట్ చేస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉన్న ఉత్సాహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 పేరిట యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. జూన్ 21న ఏపీలో యోగా దినోత్సవం నిర్వహించేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని మోదీ సూచించారు.

## బెంగళూరు చిన్నస్వామి
# స్టేడియం వద్ద విషాదం ..

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనతో ఆర్సీబీ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. చిన్నస్వామి స్టేడియంవైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం..

ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవేరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.

# ఇప్పటివరకూ ఒక లెక్క.. ఇప్పటి నుంచి ఒక లెక్క

మొదటి పేజి తరువాయి




వాటికి సంబంధించిన వివాదాలు గుట్టుగుట్టలుగా పెండింగ్‌లో పడ్డాయంటూ విమర్శలు వచ్చాయి. అలాగే ధరణి పోర్టల్ నిర్వాహణను ప్రైవేటు సంస్థకు ఇవ్వటం వల్ల.. ప్రజలకు సంబంధించిన సమాచారానికి గోప్యత లేకుండా పోయిందని.. దీని వల్ల చాలా అక్రమాలకు ధరణి పోర్టల్ కారణమైందంటూ ఆరోణపలు వెల్లువెత్తాయి. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాన అజెండాగా మారింది ధరణి పోర్టల్. అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామంటూ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అన్నట్టుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ నిర్వాహణను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్‌కి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పోర్టల్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. ఇక ధరణి పోర్టల్‌కి భూభారతి పోర్టల్‌కు నక్కకు నాగలోకానికి ఉన్నంతా తేడా ఉందన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. భూ భారతితో రెవెన్యూ సమస్యల పరిష్కారం దిశగా నడుస్తున్నామన్నారు. జూన్ 20 తేదీ వరకు రెవెన్యూ వ్యవస్థ గ్రామాలకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. 18 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి భూభారతిని తీసుకువచ్చామన్న పొంగులేటి వచ్చే ఎన్నికల్లో భూభారతి చట్ట తమ ప్రభుత్వానికి రెఫరెండమని స్పష్టం చేశారు.

20 వరకు సదస్సులు..

భూభారతి అమలులో భాగంగా ఈ నెల 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది ప్రభుత్వం. తహసీల్దార్‌తో కూడిన బృందం గ్రామాల్లోకి వెళ్లి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, పరిష్కరిస్తుంది. పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన మండలాల్లో 55 వేల దరఖాస్తులు వస్తే.. అందులో 60శాతానికి పైగా పరిష్కరించామని చెప్తోంది ప్రభుత్వం. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతోపాటు సర్వే మ్యాపును జతపరుస్తోంది. రెండు, మూడు నెలల్ల 6వేల మంది సర్వేయర్లను నియమించి.. రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామంటోంది.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
# తేదీలు ఖరారు చేసిన కేంద్రం

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను ఖరారు చేసింది. జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకు ఈ సమావేశాలు జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెణ్ రిజిజు బుధవారం ప్రకటించారు. మొత్తం 23 రోజుల పాటు సాగే ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టడంతో పాటు, జాతీయ భద్రత, ఆర్థిక స్థితిగతుల వంటి అంశాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, అనంతరం భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' వ్యవహారాలపై పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చించాలని విపక్షాలు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్షాకాల సమావేశాల్లో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందని సమాచారం.

విపక్షాల డిమాండ్లు, ప్రధానికి లేఖ

పహల్గామ్ ఉగ్రదాడి, ఆ తర్వాత జరిగిన పరిణామాలు, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రభుత్వ పెద్దలు మౌనం వహిస్తున్నారని, దీనిపై ప్రజల్లో అనేక ప్రశ్నలున్నాయని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ 16 ప్రతిపక్ష పార్టీలకు చెందిన 200 మందికి పైగా లోక్ సభ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణకు అంగీకరించడం, ట్రంప్ మధ్యవర్తిత్వంపై విపక్షాలు కేంద్రాన్ని నిలదీస్తున్నాయి. ఈ సమావేశాల్లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చే అవకాశం ఉంది.

## అంగన్వాడీ కేంద్రాల్లో బిర్యానీ మంత్రి సీతక్క ప్రకటన

హైదరాబాద్: తెలంగాణలో అంగన్వాడి విద్యార్థులకు మంత్రి సీతక్క శుభవార్త అందజేశారు. చిన్నపిల్లలకు ఆహారం పట్ల జాగ్రత్తలు తీసుకున్నారు. పిల్లలకు పోషకాహార లోపం తలెత్తకుండా అనేక రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ సీతక్క స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో విద్యను, ఆరోగ్య భద్రతను మెరుగుపరుచుకునే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ పని చేయాలని సీతక్క సూచించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారాన్ని మరింత రుచికరంగా తయారు చేసి అందిస్తామని సీతక్క అన్నారు. వారంలో ఒకటి రెండు సార్లు చిన్నపిల్లలకు ఎగ్ బిర్యానీ అందించేలా మెనూ మార్చబోతున్నామని సీతక్క స్పష్టం చేశారు. ఈ విధానాన్ని తొందర్లోనే ప్రారంభిస్తామని సీతక్క వెల్లడించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అనేక రకాల మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే అంగన్వాడి విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో సీతక్క తీసుకున్న ఈ నిర్ణయానికి తల్లిదండ్రులు సంతోషపడుతున్నారు.

## కవిత అంశం టీ కప్పులో తుఫాను లాంటింది

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయ ఉనికి కోసమే పోరాటం చేస్తుందని, వార్తల కోసమే లేఖలు రాశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడారు. కవిత అంశం టీ కప్పులో తుఫాను లాంటిందని అన్నారు. కేటీఆర్, కవిత పంచాయతీ కాంగ్రెస్ కు అవసరం లేదని, విచారణకు ఎవరిని పిలవాలనేది కాళేశ్వరం కమిషన్ ఇష్టమని పొన్నం అన్నారు. నీళ్లు ఇస్తే సంతోషమే.. కానీ, నీళ్లలా తెలంగాణ ధనాన్ని బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమం గాంధీ భవన్ లో ఏర్పాటు చేశారు. సత్వర సమస్యల పరిష్కారం కోసం మంత్రుల ముఖాముఖి కార్యక్రమం ఉపయోపగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కృషి చేసిన పార్టీ కార్యకర్తలకు మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం చాలా ఉపయోగపడుతుంది. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదు.. హన్మంతుని గుడి లేని గ్రామం లేదు అనే నానుడి ఉండేది. మళ్లీ అదే నినాదంతో పనిచేస్తున్నాం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## హద్దులు మీరొద్దు.. రాహుల్‌పై
# అలహాబాద్ హైకోర్టు ఆగ్రహం

అలహాబాద్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై అలహాబాద్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆర్మీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని.. భావ ప్రకటన స్వేచ్ఛ పేరుతో హద్దులు మీరొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యానికి కూడా పరిమితులు ఉంటాయని.. సైన్యాన్ని కించపరచకూడదని పేర్కొంది. చైనాతో గాల్వాన్ ఘర్షణలపై రాహుల్ చేసిన కామెంట్స్‌ను అలహాబాద్ హైకోర్టు తప్పుబట్టింది. 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లక్నో కోర్టు సమన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సుభాష్ విద్యార్థితో కూడిన సింగిల్ బెంచ్ ధర్మాసనం ఇవాళ విచారణ జరిపింది. రాహుల్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ధర్మాసనం.. వాక్ స్వాతంత్ర్యం హక్కులో ఏ వ్యక్తికైనా, సైన్యానికి అయినా పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసే స్వేచ్ఛ లేదంటూ స్పష్టం చేసింది. భవిష్యత్ లో సైన్యం గురించి అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని రాహుల్ గాంధీని హైకోర్టు మందలించింది. కాగా, 2022లో భారత్ జోడో యాత్రలో రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.. చైనా సైనికులు అరుణాచల్ ప్రదేశ్‌లో భారత ఆర్మీపై దాడులు చేస్తున్నారని.. సైనికులను కొడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. చైనా 2000 కిలో మీటర్ల భారత భూ భాగాన్ని ఆక్రమించి, 20 మంది భారత సైనికులను చంపేసిందని రాహుల్ ఆరోపణలు చేశారు. ఆయన అవమానకరమైన వ్యాఖ్యలు చేశారంటూ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు రాహుల్ గాంధీకి కోర్టు సమన్లు జారీ చేసింది.

## ప్రధాని మోదీ తన ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి,
# పరిస్థితులను అనుక్షణం పర్యవేక్షించారు

న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ జరిపిన ఉగ్రదాడికి ప్రతిగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ ' పేరిట ప్రతీకార దాడులు చేపట్టింది. ఈ వైమానిక దాడులను ప్రధాని నరేంద్ర మోదీ రాత్రంతా పర్యవేక్షించారని, ఉగ్రవాదాన్ని తిప్పికొట్టే విషయంలో ఆయనకున్న సంకల్పాన్ని ఈ దాడులు మరింత బలోపేతం చేశాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఎన్‌డీటీవీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. మే ఏడున భారత సైన్యం పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ప్రదేశాలపై దాడులు చేసిందని, జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నదని సింగ్ తెలిపారు. ఆ సమయంలో ప్రధాని మోదీ తన ఇతర వ్యాపకాలను పక్కనపెట్టి, పరిస్థితులను అనుక్షణం పర్యవేక్షించారన్నారు. ప్రశాంతత అలవాటైన ఆయనకు ఆందోళన అంటే ఏమిటో తెలియదని తాను అనుకున్నానని సింగ్ అన్నారు. గతంలో ప్రధాని రాత్రివేళల్లో కూడా పని చేశారని, అయితే ఇప్పుడు తాను చూసినది ప్రత్యేకమైనదని సింగ్ తెలిపారు. పరిస్థితి తీవ్ర స్థాయికి చేరుకుంటుండటంతో ప్రధాని రక్షణ దళాలకు అక్కడున్న పరిస్థితులు, వారి విచక్షణ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను ఇచ్చారన్నారు. ఇటువంటిది గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఆ సమయంలో ప్రధాని మోదీ ఎంతో స్పష్టతతో నిర్ణయం తీసుకున్నారని, పౌరులకు హాని కలిగించకుండా, ఉగ్రవాద శిబిరాలను, ఉగ్రవాద వనరులను అణిచివేయాలని సూచించారన్నారు. పహల్గామ్ ఉగ్ర దాడి అనంతరం భారత్ ఎంతో సంయమనంతో 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుని, దాడులు చేసిందని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

## జగన్ రాక్షస పాలనపై సమర శంఖంలా 'యువగళం'..



అమరావతి: రాష్ట్ర రాజకీయాలను మలుపుతిప్పిన యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని యువనేత నారా లోకేశ్... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అందజేశారు. క్యాబినెట్ సమావేశం సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో పుస్తక ప్రతిని పవన్ తో పాటు, ఇతర మంత్రులకు లోకేశ్ అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... నాటి రాక్షస పాలనపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో యువగళం పాదయాత్ర సఫలీకృత మైందన్నారు. ఆనాటి అనుభవాలను కళ్లకి కట్టినట్లుగా పుస్తక రూపంలో తేవడంపై లోకేశ్‌ను ప్రశంసించారు. ఈ రోజుకి అరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత ప్రభుత్వ పాలన పీడకలను ఇప్పటికీ జనం మర్చిపోలేదని తెలిపారు. యువగళం పాదయాత్ర నాటి అనుభవాలను ఈ సందర్భంగా యువనేత లోకేశ్... పవన్ కల్యాణ్‌తో పంచుకున్నారు.

## రాష్ట్రంలోని పాడి రైతులకు కాంగ్రెస్ సర్కార్ శుభవార్త

మొదటి పేజి తరువాయి



అయితే తాజాగా రాష్ట్రంలోని పాడి రైతులకు కాంగ్రెస్ సర్కార్ శుభవార్త చెప్పింది. పాడి రైతుల సంక్షేమం కోసం రాష్ట్రంలో కొత్తగా ఇందిరా డెయిరీ పథకం అమలు చేయనున్నట్లు పేర్కొంది. ఈమేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఇందిరా డెయిరీ పథకం కింద ప్రతి లబ్ధిదారుడికి రెండు గేదెలు ఉచితంగా ప్రభుత్వం ఇవ్వనున్నట్లు భట్టి తెలిపారు. రాష్ట్రంలోని పాడి రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందిరా డెయిరీ పథకం కింద ప్రతి లబ్ధిదారుడికి రెండు గేదెలు ఉచితంగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మధిర క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఇందిరా డెయిరీ పథకం అమలు తీరుపై అధికారులతో చర్చించారు. లబ్ధిదారులు ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండానే ఉచితంగా గేదెల పంపిణీ ఉంటుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరా డెయిరీ పథకం విధి విధానాలను ప్రస్తావించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ పథకం వర్తించాలంటే భూమి ఉండాలన్న నిబంధన లేదని ఏదీ లేదని స్పష్టం చేశారు. అలాగే గేదెలు లేని వారికి ఇందిరా డెయిరీ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం ప్రధానోద్దేశం.. పాడి రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాకుండా.. వారి జీవనోపాధిని మెరుగుపరచడం అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## పాకిస్థాన్ కు ఏడీబీ రూ.6,800 కోట్ల సాయం...

ఢిల్లీ: అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ గత నెలలో పాకిస్థాన్‌కు భారీ ఆర్థిక ప్యాకేజీని విడుదల చేసిన నేపథ్యంలో, తాజాగా ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) కూడా సుమారు 800 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 6,800 కోట్లు) ఆర్థిక సహాయాన్ని ఆమోదించడంపై భారతదేశం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పొరుగు దేశానికి అందుతున్న ఈ నిధులు అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలకు, సైనిక వ్యయాలకు మళ్లిస్తున్నారని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. గత నెలలోనే ఐఎంఎఫ్ నుంచి పాకిస్థాన్ ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,500 కోట్లు) ప్యాకేజీని అందుకుంది. ఆ సమయంలో కూడా భారత్ తన అభ్యంతరాలను స్పష్టంగా తెలియజేసింది. ఇప్పుడు ఏడీబీ కూడా పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడంపై భారత్ మరోసారి గళం విప్పింది. భారతదేశం వాదన ప్రకారం, పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకరమైన రీతిలో బలహీనపడుతోంది. 2018లో పాకిస్థాన్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)లో పన్నుల ద్వారా వచ్చే ఆదాయం 13 శాతంగా ఉండగా, 2023 నాటికి అది కేవలం 9.2 శాతానికి గణనీయంగా పడిపోయిందని భారత్ గుర్తు చేసింది. ఇదే సమయంలో పాకిస్థాన్ తన రక్షణ వ్యయాన్ని పెంచుకుంటూ పోతోందని, ఇది ఆ దేశ ఆర్థిక దుర్బలత్వానికి అద్దం పడుతోందని పేర్కొంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐఎంఎఫ్, ఏడీబీ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి పొందుతున్న నిధులను పాకిస్థాన్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు కాకుండా, సైనిక అవసరాలకు, ఉగ్రవాద కార్యకలాపాలకు మళ్లిస్తోందని భారత్ ఆరోపించింది. ఈ నిధుల దుర్వినియోగం జరుగుతోందన్న తమ ఆందోళనలను భారత్ అంతర్జాతీయ వేదికలపై పలుమార్లు వ్యక్తం చేస్తూనే ఉంది. తాజా ఏడీబీ నిర్ణయంతో మరోసారి ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

## జనసేన పార్టీ 100% స్ట్రైక్ రేట్ విజయానికి ఏడాది:

మొదటి పేజి తరువాయి

ఐదేళ్ల అరాచక పాలనను అంతమొందించి, నిరంకుశ పోకడలను ప్రజలు తమ ఓటు హక్కుతో తిప్పికొట్టి, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు మార్గం సుగమం చేసిన రోజని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. "దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దృఢమైన నాయకత్వం, నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మార్గనిర్దేశంలో, అలాగే దశాబ్ద కాలంగా ఎన్నో పోరాటాలు చేసి, దాడులను ఎదుర్కొని నిలబడిన జనసైనికులు, వీరమహిళల స్ఫూర్తి, వ్యవస్థలో మార్పు తీసుకురావాలన్న జనసేన పార్టీ సంకల్పానికి ప్రజలు అండగా నిలిచి చారిత్రక విజయాన్ని అందించారు" అని తెలిపారు. ఎన్డీయే కూటమి చారిత్రక విజయానికి, జనసేన పార్టీ 100 శాతం స్ట్రైక్ రేట్‌తో సాధించిన విజయానికి ఏడాది పూర్తయిందని సంతోషం వెలిబుచ్చారు. ప్రజలు ఇచ్చిన తీర్పును బాధ్యతగా స్వీకరించామని, గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుకుంటూ, భావి తరాలకు బంగారు భవిష్యత్తును అందించేలా కృషి చేస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. "రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్ర 2047' దిశగా నడిపించేందుకు, 'వికసిత్ భారత్ 2047' లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్‌ను కీలక భాగస్వామిగా నిలిపేందుకు ఉమ్మడి ప్రణాళికతో ముందుకెళుతున్నాం. రాజకీయాలకు అతీతంగా ఆంధ్ర ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పరిపాలనను అందిస్తుంది" అని ఆయన వివరించారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతమైన పరిపాలన అందిస్తామని, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా మరింత బాధ్యతతో పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ చారిత్రక విజయంలో కీలక పాత్ర పోషించిన జనసైనికులకు, వీరమహిళలకు, తెలుగుదేశం, బీజేపీ కార్యకర్తలకు, మూడు పార్టీల నాయకులకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సమష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన కొనియాడారు.

## భారత్ దౌత్య యుద్ధం..
# మలేసియాలో పాక్ పాచిక పారలేదు..!

ఇంటర్నెట్‌డెస్క్: పాకిస్థాన్ ప్రాయోజిక తీవ్రవాదం, ఆపరేషన్ సిందూర్‌పై వివిధ దేశాలకు వివరించడానికి పార్లమెంటు సభ్యులతో కూడిన ప్రతినిధి బృందాలు ఆయా దేశాల్లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. భారత్ చేస్తోన్న ఈ ప్రయత్నాలను అడ్డుకునేందుకు దాయాది పన్నిన కుయుక్తులకు ఎదురుదెబ్బ తగిలింది. జనతాదళ్(యూ)కు చెందిన పార్లమెంటు సభ్యుడు సంజయ్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష దౌత్య ప్రతినిధి బృందం మలేసియా లో నిర్వహించాలనుకున్న కార్యక్రమాలన్నింటిని రద్దు చేయాలంటూ పాక్ చేసిన అభ్యర్థనను పట్టించుకోలేదు. ప్రణాళిక ప్రకారం సంజయ్ బృందం పాల్గొనాలనుకున్న 10 కార్యక్రమాల రద్దు కోసం పాక్ ఎంబసీ మలేసియా ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమయంలో మతం అంశాన్ని ముందుపెట్టింది. "మనవి ఇస్లాం దేశాలు. భారత ప్రతినిధుల మాటలు వినకండి. ఆ దేశ బృందం కార్యక్రమాలను రద్దు చేయండి" అని అభ్యర్థించింది. దీంతోపాటు కశ్మీర్ అంశం ఐక్యరాజ్యసమితి పరిశీలనలో ఉందని కొన్ని దేశాలను భారత్‌కు దూరం చేసే ప్రయత్నాలు చేసింది. కానీ మలేసియా మాత్రం ఇవేవీ పట్టించుకోలేదు. తమ దేశంలో భారత ఎంపీలు కార్యక్రమాలు ఏర్పాటుచేసుకోవడానికి అనుమతించింది. దాంతో మన బృందం పాక్ ప్రేరేపిత తీవ్రవాదంపై అక్కడి ప్రభుత్వానికి అవగాహన కల్పించడంతోపాటు భారత్ తీసుకుంటున్న చర్యల్నీ వివరించింది. ఆ సమావేశాల దృశ్యాలను సంజయ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. మలేసియాతో పాటు జపాన్, దక్షిణ కొరియా, ఇండోనేసియా, సింగపూర్‌లలో ఈ బృందం పర్యటిస్తోంది.

## ట్రంప్ ఫోన్ బెదిరింపులకు మోడీ లొంగిపోయారు..

ఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోడీ భయపడ్డారని విమర్శలు గుప్పించారు. నరేందర్.. సరెండర్ అనగానే ఒక్కసారిగా బెదిరిపోయాడని ఎద్దేవా చేశారు. ట్రంప్ భయంతోనే పాకిస్తాన్‌తో కాల్పుల విరమణను మోడీ ప్రకటించారని ఆరోపించారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో ఇందిరా గాంధీ ఎవరికీ భయపడలేదని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గుర్తు చేశారు. అయితే, చైనా, పాకిస్తాన్‌కు భారత్ సత్తా ఏంటో ఇందిరా గాంధీ చూపించారని రాహుల్ గాంధీ అన్నారు. సరెండర్ కావడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు అలవాటే అంటూ సెటైర్లు వేశారు ఇదిలా ఉంటే.. ఇంతకు ముందు కూడా ఆపరేషన్ సింధూర్‌పై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్ తో పాటు, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు చేసి ధ్వంసంపై రాహుల్ చేసిన ట్వీట్ తీవ్ర దుమారం రేపుతుంది. ఆపరేషన్ సింధూర్‌కి ముందు.. కేంద్రం పాకిస్తాన్‌కు సమాచారం ఇచ్చినట్లు ఆరోపణలు చేశారు. ఈ ట్వీట్ దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతుంది. ఇది మరిచిపోక ముందే రాహుల్ ఇవాళ మరోసారి ఆపరేషన్ సింధూర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సింధూర్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు (జూన్ 3న) ఆయన మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోడీ భయపడ్డారని విమర్శలు గుప్పించారు. నరేందర్.. సరెండర్ అనగానే ఒక్కసారిగా బెదిరిపోయాడని ఎద్దేవా చేశారు. ట్రంప్ భయంతోనే పాకిస్తాన్‌తో కాల్పుల విరమణను మోడీ ప్రకటించారని ఆరోపించారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో ఇందిరా గాంధీ ఎవరికీ భయపడలేదని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గుర్తు చేశారు.

## ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4

అమరావతి: జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మార్గదర్శకమైన రోజని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ఈ రోజు ప్రజాస్వామ్యానికి కొత్త దిశను చూపిందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది కేవలం ప్రభుత్వ విజయం మాత్రమే కాదని, ప్రజా సేవ చేయాలనే సంకల్పానికి ప్రజలు ఇచ్చిన బలమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తొలి ఏడాదిలోనే అసాధారణ కృషి చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "రాష్ట్రంలో ఏ శాఖను పరిశీలించినా అప్పులు, అర్జీలే దర్శనమిచ్చే దుస్థితి నుంచి బాధ్యతలు స్వీకరించిన మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ప్రతిష్ఠ, అనుభవం, కఠోర శ్రమతో మొదటి సంవత్సరంలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలను అమలు చేసింది" అని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. "తొలి నెలలోనే రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాం. పేదవారి ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. రికార్డు స్థాయిలో 54 లక్షల టన్నుల ధాన్యం సేకరించి, రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించాం" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అంతేకాకుండా, 20 వేల కిలోమీటర్ల రోడ్లను గుంతలు లేకుండా మరమ్మతులు చేశామని, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునఃప్రారంభించామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చామని అన్నారు. మత్స్యకార భరోసా కింద వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచామని, సేద్యానికి ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్‌ను, 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలను పంపిణీ చేశామని గుర్తుచేశారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, తద్వారా 6 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని చెప్పారు. "ఇలా ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు సాగుతోంది" అని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వ పనితీరు వల్ల నేడు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొందని, గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, రాత్రి వేళల్లో మహిళలు క్షేమంగా ఇళ్లకు చేరుకుంటున్నారని, యువత మాదకద్రవ్యాలకు దూరమయ్యారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. పాలనలో వినూత్నంగా 'మిత్ర-వాట్సాప్ గవర్నెన్స్', డ్రోన్ల వినియోగం వంటి సంస్కరణలు తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ విజయాలన్నీ ప్రజల భాగస్వామ్యం వల్లే సాధ్యమయ్యాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మీ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తుంది. రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై తెలుగువారి కీర్తిని మరోసారి ప్రపంచానికి పరిచయం చేద్దాం" అని అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జెకె సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 బెడ్ షీట్లు కవర్లు , దిండ్లుకవర్లు అందజేత.




ఎటపాక ( జనం రిపోర్టర్ ) : చింతూరు ఆరోగ్య సామాజిక కేంద్రంలో బుధవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగుల బెడ్ లకు 100 బెడ్ షీట్లు కవర్లు100 పిల్లోకవర్లను ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి కి అందజేయడం జరిగింది. రోగులకు బెడ్ షీట్లు పిల్లో కవర్స్ అందుబాటులో సరిపడా లేవని గతంలో జమాల్ ఖాన్ కు కోటిరెడ్డి విన్నవించగా జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి 100 బెడ్ షీట్ కవర్లు 100 పిల్లో కవర్లు తమ ట్రస్ట్ లోగో తో చేయించి అందజేయడం జరిగింది. గతంలో ఆసుపత్రి ఆవరణలో ట్రస్ట్ ద్వారా లక్షా 50 వేల రూపాయల వ్యయంతో త్రాగునీటి బోరును అడిగిన వెంటనే వేయించడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి ఆసుపత్రికి ఉపయోగపడే వాటిని అందజేయడం పట్ల సూపరిండెంట్ కోటిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది జమాల్ ఖాన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి స్టాప్ నర్స్ జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎండి జావేద్, ఎస్ కే రసూల్, మండల నాయకులు ఎండి జహంగీర్, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం, వైసిపి ఎక్స్,ఎమ్మెల్యే అదీప్ రాజ్,







పెందుర్తి : జనం రిపోర్టర్, గణేష్, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అన్నం రెడ్డి అదీప్ రాజ్ స్పష్టం చేశారు, బుధవారం ఉదయం వైసిపి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వెన్నుపోటు దినం సందర్భంగా రాంపురం నుండి పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆ పార్టీ శ్రేణులు రాలీ నిర్వహించాయి అనంతరం తాసిల్దార్ ఆనంద్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు, ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని మండిపడ్డారు, కార్యక్రమంలో మూడు మండలాల నుండి పెద్ద సంఖ్యలో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జగన్ గత ఐదేళ్లు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాడు

**వైసీపీ నేతలు ఇంకా ఏం దోచుకుందామని రోడ్ల మీదకు వస్తున్నారు ఈ సంవత్సర కాలంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందింది: తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**



ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, జూన్ 4 ( జనం రిపోర్టర్ ) : ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వం ఎంతో అద్భుతంగా పరిపాలన సాగిస్తోందని తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. స్వర్గీయ దేవినేని వెంకటరమణ 26వ వర్ధంతిని పురస్కరించుకొని నందిగామ పట్టణం రైతుపేట లో రమణ విగ్రహానికి ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక నేతలతో కలిసి



పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ సెంటర్ నందు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ అన్న క్యాంటీన్లో పేదలకు అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐదేళ్ల రాక్షస పాలనకు ప్రజల చరమగీతం పాడారని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ఏడాది పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. ఈరోజు ఇంకా ఏం దోచుకుందామని వైసిపి నేతలు రోడ్లమీదకు వస్తున్నారో సమాధానం చెప్పాలని అన్నారు. నియోజకవర్గాన్ని ఐదేళ్లు భ్రష్టు పట్టించారని విమర్శించారు. రమణ తన నిరుపమాన సేవలతో ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం ఏర్పరుచుకున్నారని మరణించి 26 సంవత్సరాలు గడిచినా ఆయన పట్ల ప్రజల ఆదరణలో ప్రేమ ఆప్యాయతలలో ఎటువంటి మార్పు లేదని అన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతకాలం స్వర్గీయ నందమూరి తారకరామారావు దేవినేని వెంకటరమణ, తంగిరాల ప్రభాకర్ రావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. వారి స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవినేని రమణ రాష్ట్ర రాజకీయాలలో చెరగని ముద్ర వేసారు

**: సూర్యచంద్రులు ఉన్నంతకాలం దేవినేని రమణ, తంగిరాల ప్రభాకరరావు గుర్తుంటారు**

**: మాజీ మంత్రి దేవినేని ఉమా,ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, జూన్ 4 : స్వర్గీయ దేవినేని వెంకట రమణ 26వ వర్ధంతిని పురస్కరించుకొని కంచికచర్లలోని దేవినేని వెంకట రమణ ప్రణీత ఘాట్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, ఏపి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పార్టీ నేతలతో కలిసి నివాళులు అర్పించారు. తొలుత కంచికచర్ల మండల కార్యాలయంలో పుణ్య దంపతులు రమణ ప్రణీతల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర మరియు జిల్లా రాజకీయాలలో దేవినేని వెంకటరమణ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 1994 లోనే నియోజకవర్గ రూపురేఖలను మార్చి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని రూపకల్పన చేసిన వ్యక్తి రమణ అని, నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలను తీసుకువచ్చి రైతన్నల చివరి ఎకరా వరకు నీరు అందించిన ఘనత రమణదన్నారు. ఆనాడు జన్మభూమి కార్యక్రమం పేరిట మన అధినేత ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని నియోజకవర్గానికి తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయంగా జన్మభూమిని



రూపకల్పన చేశారన్నారు. తంగిరాల ప్రభాకర రావు నిస్వార్ధ నాయకుడిగా ఎమ్మెల్యేగా నియోజకవర్గ రాజకీయాలలో తనదైన ముద్రను వేసుకున్నారన్నారు. నియోజకవర్గంలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం దేవినేని వెంకటరమణ తంగిరాల ప్రభాకర రావు నియోజకవర్గ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఇదే రోజు గత సంవత్సరం రాష్ట్ర ప్రజలు రాష్ట్రమంతటా భారీ మెజార్టీలను ఇచ్చి ఎన్డీఏ కూటమిని ఏర్పరచి ఏపీలో రాక్షస, విధ్వంసకర పాలకులకు స్వస్తి పలికారన్నారు. దేవినేని వెంకటరమణ తంగిరాల ప్రభాకరరావు ఆశయాల సాధనకు, వారి అడుగుజాడలలో పని చేస్తామని స్పష్టం చేశారు.

## రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి నిరుద్యోగికి సాయం అందించాలి

### ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి. కుతుబ్



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ జూన్ 4/ ( జనం రిపోర్టర్ ) : నిరుద్యోగులకు ఇస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసిన ప్రతి నిరుద్యోగి కి రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని అఖిలభారత యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం.డి. కుతుబ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన అమరచింత మండల కేంద్రంలోని నాలుగో వార్డులో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా,కుతుబ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను భీముల పేరుతో మధ్యపెడుతూ మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగులకు ఇస్తానన్న రాజు యువ వికాసానికి అనేక కొర్రీలు పెట్టిందని ఆరోపించారు. లక్షా రెండు లక్షలు మూడు లక్షలు నాలుగు లక్షలకు దరఖాస్తు చేసుకున్న ప్రతినిధికి ఈ స్కీమ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మొదటగా లక్ష మందికి ఇస్తామని జూన్ రెండవ తేదీని ప్రకటించి అది కూడా వాయిదా వేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని పరిగణలోకి తీసుకొని వారు దరఖాస్తు చేసుకున్న యూనిట్ ప్రకారం ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈఐవైఎఫ్ నాయకులు అనురాగ్, చేతన్, ఆదర్శ, తేజ, విశాల్ పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహించిన నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఎన్టీఆర్ జిల్లా నందిగామ జూన్ 4 ( జనం రిపోర్టర్ ) : తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా, కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఈరోజు నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'వెన్నుపోటు దినం' నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు , శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు.భారీ సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని నాయకులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నందిగామ మాజీ శాసనసభలో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు




అనేక హామీలు ఇచ్చిన టీడీపీ కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత, అన్నింటినీ మర్చిపోయిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా, ఎన్నికల్లో ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్' హామీలతో పాటు 143 వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు.అలా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని,టీడీపీ కూటమి ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.దీనితో పిల్లలు,విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు.. ప్రతి ఒక్కరూ ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, అన్ని రంగాలు తిరోగమనం. స్కూళ్లు, ఆస్పత్రులు అన్నీ నాశనం అవుతున్నాయని మరోవైపు తొలి ఏడాదిలోనే ఏకంగా రూ.15 వేల కోట్ల కరెంటు బిల్లుల షాక్ భారం ప్రజల పై మోపారని తెలిపారు.ఒక్కటంటే ఒక్క పథకం అమలు చేయకపోయినా ఏడాది కాలంలో దాదాపు రూ.1.50 లక్షల కోట్ల అప్పుచేశారని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన పాలనను విధ్వంసక పాలనగా అభివర్ణించిన కూటమి నేతలు నేడు అందిస్తున్న పాలన విధ్వంసక పాలన కాదా అని ప్రశ్నించారు.ఓట్ల లెక్కింపు జరుగుతుండగానే టిడిపి గుండాలు కర్రలు, గడ్డపారులతో రోడ్డున పడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనుల శిలాఫలకాలను, వాక్-వే తదితరాలను ధ్వంసం చేయటం విధ్వంసం కాదా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 50 మందికి పైగా అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులను కురిచేయడం విధ్వంసం కాదా అని ప్రశ్నించారు.నందిగామ నియోజకవర్గంలో నాలుగు మండలాల పరిధిలో 30 మందికి పైగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అన్యాయంగా రౌడీ సీట్లుగా నమోదు చేయడం, యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేయడంతో, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని,మహిళలు, బాలికలు,దళితులకు రక్షణ కరువైందని ఇదీ టీడీపీ కూటమి ప్రభుత్వ నిర్వాకమన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ జడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ హోదాల్లోఉన్న పార్టీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో కొనసాగుతున్న ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలు



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలంలోని పాటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గత రెండు రోజుల నుండి ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం అర్చకులు జలాధివాసం, మంగళహారతి, నిర్వహించి ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు. రేపు ధ్వజస్తంభ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు.

## ఆత్మకూరు పట్టణంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న గ్రామదేవతల,



( జనం రిపోర్టర్ ) : బొడ్రాళ్ళ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బుధవారం ఆత్మకూరు మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. బొడ్రాళ్ళకు, గ్రామదేవతలకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలో ఇంత వైభవంగా నిర్వహిస్తున్న గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు వారు అన్నారు. నేటి బొడ్రాళ్ల విగ్రహ ప్రతిష్ట అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొంటామని గాయత్రి రవికుమార్ యాదవ్ దంపతులు తెలిపారు.

## పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కు సహకరిద్దాం

### జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి. శ్రీరాములు




బుక్కరాయసముద్రం ( జనం రిపోర్టర్ ) : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ మాసోత్సవాలు పురస్కరించుకొని 15 రోజులు పొగాకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పొగాకు నియంత్రణ జిల్లా సమన్వయకర్త శ్రీరాములు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తెహరున్నిస జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బి. శ్రీరాములు ఆధ్వర్యంలో వేరు వేరుగా బుక్కరాయసముద్రం నందు పోలీస్ స్టేషన్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆర్టీసీ బస్టాండ్ నందు, పొగాకు కు వ్యతిరేకంగా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా .శ్రీరాములు మాట్లాడుతూ సిగరెట్టు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియజేశారు . కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు . పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందని కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవాళి ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై %జూూూా% -2003 చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారు. ఇలా యువత మారకద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దేశ భవిష్యత్తు అగమ్య గోచరం కానుంది.సిగరెట్ వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి క్యాన్సర్ కు ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తులు , జీర్ణాశయ జననేంద్రియ అవయవ క్యాన్సర్ కు కారణమవుతున్నాయి.అలాగే బహిరంగ ధూమపానము చేసిన ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జరిమానా రూ:200 కూడా విధించడం జరుగుతుంది పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించ రాదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ బి. శ్రీరాములు , సీఐ పుల్లయ్య, ఏ ఎస్ ఐ ఆదినారాయణ మల్లికార్జున పోలీస్ సిబ్బంది,, ఆరోగ్య శాఖ నుండి మెడికల్ ఆఫీసర్ , సి హెచ్ ఓ మోహన్ రావు, పి పి హెచ్ ఎన్ చెన్నమ్మ , సూపర్వైజర్ సత్యనారాయణ , ఏఎన్ఎం అది నారాయణమ్మ ఆశా లు ప్రజలు,పాల్గొన్నారు.

## ప్రథమ బహుమతి సాధించిన ఏలేశ్వరం బ్యాడ్ బాయ్స్ టీం

**ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు**



ఏలేశ్వరం, జూన్ 04, (జనం రిపోర్టర్)కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము.ఏలేశ్వరంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు చేపట్టిన వరుపుల రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్, గ్రౌండ్ టీం, బొదిరెడ్డి గోపి యువసేన ఆధ్వర్యంలో చేపట్టారు, రాష్ట్రస్థాయిలో చేపట్టిన ఈ క్రికెట్ టోర్నమెంట్ కు 40 టీములు పాల్గొనగా 22 రోజులపాటు పోటీల నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో ఏలేశ్వరమునకు చెందిన బ్యాడ్ బాయ్స్ టీం విజయం సాధించగా రన్నర్ గా జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం నిలిచింది. గెలుపొందిన టీములకు ప్రథమ బహుమతి 50 వేలు నగదు షీల్డ్ ను యువనేత బొదిరెడ్డి గోపి సమకూర్చగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా, చేతుల మీదుగాఅందజేసారు, రన్నర్ టీంకు 30000 నగదు షీల్డ్ ను ముగడ శ్రీనివాస్



సమకూర్చగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేతులు మీదుగా అందజేసారు. శిడగం బాలు,కిలారీ రాంబాబు, గొంతిరెడ్డి రవి మేన్ ఆఫ్ ది మ్యాచ్, సిరీస్ లకు సమకూర్చగా, ఎస్ ఐ, రామలింగేశ్వరరావు, స్థానిక నేతల చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా గెలుపొందిన ప్రథమ ద్వితీయ టీం లను అభినందించారు. యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. గోపి మాట్లాడుతూ. దివంగత వరుపులు రాజా స్మారక మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి టీంకు అభినందనలు తెలిపారు. సుమారు 20 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న క్రికెట్ టీమ్లకు అన్ని వసతులు కల్పించిన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రథమ స్థానంలో ని లిచిన ఏలేశ్వరం బ్యాడ్ బాయ్స్ టీంను. రన్నర్ గా నిలిచిన జగ్గంపేటకు చెందిన వారియర్స్ టీం ను అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సూచనలతో రానున్న రోజుల్లో ఏలేశ్వరంలో ఉన్న ఆట స్థలాన్ని. అన్ని వసతులు కల్పించే తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొదిరెడ్డి గోపి, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, యాల జగదీష్, ముగడ శ్రీనివాస్, కర్రోతు గాంధీ, శంఖాన్ని బాబ్జి, రుచి రమేష్, అనంతారపు రాజు, ఇన్చార్జి ప్రిన్సిపల్ కారోతు బాబ్జి, సిడగం ఫణి, ప్రభాకర్, గ్రౌండ్ టీం సభ్యులు పలువురు క్రీడాభిమానులు. పాల్గొన్నారు

## అక్రమంగా ఆవులు తరలిస్తున్న వాహనం సీజ్. సదరు వ్యక్తిపై కేసు నమోదు.ఎస్ఐ చినబాబు



రాజవొమ్మంగి, జూన్ 4 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని జడ్డంగి పోలీసు స్టేషన్ చెక్ పోస్టు వద్ద బుధవారం జడ్డంగి ఎస్ఐ చినబాబు వారి సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా నేకురి కళ్యాణ్ అడ్డతీగలకు చెందిన ఆసామి తన బొలెరో పికప్ వాహనంలో 5 ఆవులను అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తుండగా సదరు వాహనాన్ని సీజ్ చేసారు సదరు ఆసామి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చినబాబు మీడియాకు వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఘనంగా జరిపిన జన్మదిన వేడుకలు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 4 ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్థం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తో పాటుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు, బంధు మిత్రులు వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి స్పీకర్ ప్రసాద్ కుమార్ ని కలిసి జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు.ముందుగా వేద పండితులు మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సభాపతి ప్రసాద్ కుమార్ గారిని ఓపెన్ టాప్ జీపులో కూర్చోబెట్టి వికారాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.

## రైతులతో సమావేశమైన వ్యవసాయ శాస్త్రవేత్తలు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు అనిత డాక్టర్ సురేష్ మండలంలోని పామిరెడ్డిపల్లి కొంకనివానిపల్లి గ్రామాల రైతులతో సమావేశం అయ్యారు. కొంకన్వానిపల్లి , పామిరెడ్డిపల్లి గ్రామాలలో శాస్త్రవేత్తలు రైతుల పలు సందేహాలను నివృత్తి చేశారు. శాస్త్రవేత్తలు నేరుగా క్షేత్రస్థాయిలో ఉన్న రైతులతో సమావేశమై అభిప్రాయాలను ,సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి నివేదించడం, అదేవిధంగా రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమము మే 29 నుండి జూన్ 12వ వరకు వరకు కొనసాగుతుందన్నారు. సైంటిస్టు డాక్టర్ సురేష్ రైతులను ఉద్దేశించి అధిక సాంద్రతలో విత్తుకోవడానికి గాను ఐ సి హెచ్-5 అనే హైబ్రిడ్ ఆముదం రకం ఉందని ఈ ఆముద రకం తక్కువ కాలపరిమితి కలిగి ఉండి అధిక దిగుబడి తీసుకోవడానికి వీలుగా తయారు చేయబడ్డదని రైతులకు తెలిపారు.ఎవరైనా సాగు చేయదలచిన రైతులు కెవికె మదనాపురం సెంటర్ లో విత్తనం అందుబాటులో ఉంచుతామని తెలిపారు.అదేవిధంగా సైంటిస్టు అనిత భూసారం పెంచుకోవడానికి గాను రైతులు జనులుగా వంటి పచ్చడట పంటలను సాగు చేసి భూమిలో దున్నాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్ వ్యవసాయ విస్తరణ అధికారి శివ కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జయప్రదం చేయండి పొగాకు రైతుల ఆందోళనను



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ,ఈరోజు వెనిగండ్ల గ్రామంలో రైతులు పండించిన పొగాకు పంటను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించటం జరిగినది ఈ కార్యక్రమానికి వెనిగండ్ల గ్రామ సిపిఐ సహాయ కార్యదర్శి సొలస వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరముల నుండి రైతులు ఏ పంట పండించిన గిట్టుబాటు ధర రావటం లేదని నిరాశ చెందుతూ ఉంటే ఐటీసీ జిపిఐ అలవెన్స్ వంటి కంపెనీలు సీడ్స్ విత్తనాలను రైతులకు అందించి మీరు పండించిన పొగాకును మేమే కొట్టామని హామీ ఇవ్వడంతో రైతులు వారి మాటలు నమ్మి అప్పులు చేసి సుమారు 120 వేల హెక్టార్లలో పొగాకు పంట పండించడం జరిగిందన్నారు ఈ పంట సుమారు 120 వేల హెక్టార్లలో వేయడం జరిగిందన్నారు కానీ పండించిన పంటకు నాలుగు వేలు లేదా ఐదు వేలకు మించి కొనటం లేదని అడుగు ఆకు అయినట్లయితే 2 వేల రూపాయలకు మించి కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం. తరపున ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి లు మీడియా ప్రకటనలో మాట్లాడుతూ 12 వేలకు కొనాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆచరణలో సాధ్యం కావడం లేదన్నారు ఈ దశలో రైతులు కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు ఈ దశలో అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే ఏజెన్సీల ద్వారా నల్ల బర్లీ వైట్ బర్లీ పొగాకులను 18 వేల రూపాయలకు కొనుగోలు చేసి రైతు కౌలు రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పొగాకు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలని గుంటూరులో గల జిపిఐ కార్యాలయం వద్ద రేపు ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహించబడుతుందని ఈ ధర్నా లో పొగాకు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం కార్యదర్శి కేతినేని అగస్టీన్ చెన్నారెడ్డి వెంకటప్ప రెడ్డి పాములు దర్గారెడ్డి

## కూటమి ప్రభుత్వం పేదవాడికి ఇంటి స్థలాలు ఇస్తానన్న మాట ఏమైంది





పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామ శాఖ మహాసభ ఈరోజు నిర్వహించడం జరిగింది ఈ మహాసభలో షేక్ బాసిదు ను కార్యదర్శిగాను సొలస వెంకటేశ్వరరావు ను జాయింట్ సెక్రెటరీ గాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి జిల్లా అగ్రిగోల్డ్ బాధితుల సంగం కార్యదర్శి కేతినేని అగస్టీన్ లు మాట్లాడుతూ గ్రామంలో రక్షిత మంచినీరు రోడ్లు డ్రైన్లు మురుగు కాలువలు ఎలక్ట్రికల్ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు ఇంటి స్థలాలు లేని అర్హులైన నిరుపేదలతో అర్జీలు వ్రాయించి సంబంధిత అధికారులకు అర్జీలను సమర్పించి అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు ఇప్పించుటకు కృషి చేయుటతోపాటు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చేంతవరకు పేదలకు అండగా భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున వెనిగండ్ల శాఖ నిరంతరం పోరాడి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు, గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వటంతో ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పటంతో పాటు మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు అంతేకాకుండా మంత్రివర్గంలో ఆమోదం పొంది జీవో పాస్ చేసి గద్దెనెక్కి సంవత్సరం కావస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఇళ్ల స్థలాల ఊసే ఎత్తకపోవడం అత్యంత బాధాకరమన్నారు ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు పట్టణాలలో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు ఇవ్వడంతో పాటు గృహోపకరణాల రేట్లు విపరీతంగా పెరిగిపోయినందున ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి బుడే గౌసు నాంచారయ్య వెంకటప్పయ్య ఇరిమేలు తదితరులు పాల్గొన్నారుభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యదర్శిగా షేక్ బాషీద్ మరియు జాయింట్ సెక్రటరీగా సులస వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## సుంకర రాంబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



ఏలేశ్వరం, జూన్ 04, (జనం రిపోర్టర్):-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధి సుంకర రాంబాబు వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి సుమారు వంద బైకులతో ర్యాలీగా ప్రత్తిపాడు బయలుదేరారు.ఈ సందర్భంగా సుంకర రాంబాబు మాట్లాడుతూ వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,ప్రతిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీగా బయలుదేరడం జరిగిందని,కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన కోరారు. అనంతరం వినాయక కాంప్లెక్స్ వద్ద ఉన్న దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక వైసిపి నేతలు సుంకర రాంబాబు,సామంతుల సూర్యకుమార్, కోరాడ ప్రసాద్ లు పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో వంగలపూడి రమణ,అనంత రమేష్,పైల విజయ్ కుమార్, నడిమింటి కృష్ణ,అంకంరెడ్డి రాజా,నక్కిన శ్రీను,శిడగం సత్తిబాబు,మామిడి లక్ష్మణ్ తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు

### శ్రీ పరంజ్యోతి భగవతి భగవాన్ ఆశీస్సులతో వర్ధినీడి

### విజయలక్ష్మి సొంత నిధులతో శ్రీమంతాల కార్యక్రమం



ఏలేశ్వరం, జూన్ 04,( జనం రిపోర్టర్):-ఏలేశ్వరం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ స్వప్న విచ్చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సాధారణ డెలివరీ కే ప్రభుత్వాసుపత్రిలో ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు బుధవారం ఏలేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కాకినాడకు చెందిన వర్ధినీడి విజయలక్ష్మి సొంత నిధులతో శ్రీమంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ శ్రీ పరంజ్యోతి భగవతీ భగవాన్ ఆశీస్సులతో సుమారు ఏడు సంవత్సరాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత శ్రీమంతాల కార్యక్రమం గర్భిణీ స్త్రీలకు నిర్వహించడం జరుగుతుందని, సుమారు వంద మందికి పైగా సామూహిక శ్రీమంతాలు మంతాలను చేయడం జరిగిందని, ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆమె తెలిపారు.అలాగే గర్భిణీ స్త్రీలు ఒకటవ నెల నుంచి తొమ్మిదో నెల వరకు పౌష్టిక ఆహారం తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వలని సూచించారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే పురుడు పోసుకోవాలని ఆమె గర్భిణీ స్త్రీలకు చెప్పారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్వైజర్ డాక్టర్ డి.శైలజ,వి.ఎన్. ఎస్.వాణి,కే వరలక్ష్మి, స్టాఫ్ నర్స్ పరిమళ,గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కు శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 4 ( జనం రిపోర్టర్ ) : చేవెళ్ల నియోజకవర్గం లోని నవాబుపేట మండల పరిధిలోని ఎకమామిడి మాదిరెడ్డిపల్లి, ఎల్లకొండ, మై తఫ్కాన్ గూడా గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల కరపత్రాలను లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య మరియు వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి ఇంటి నిర్మాణం కరపత్రాలు అందించడం మరియు ఇంటి నిర్మాణం కూడా శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాల యాదయ్య, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి ,జిల్లా సీనియర్ నాయకుడు చిట్యపు మల్లారెడ్డి, మండలం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బలవంత్ రెడ్డి, ఎకమామిడి గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ, దేవయ్య, మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తలారి ప్రభాకర్, శ్యామ్, రవీందర్, మైతాఫ్కాన్ గూ డా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అనిత మల్ రెడ్డి, ఎల్లకొండ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావు గారి వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సీనియర్ హాజరైనారు.నవాబ్ పేట్ మండలం ఎక్ మామిడి, మాదిరెడ్డిపల్లి, ఎల్లకొండ, మరియు మైతాబ్ ఖాన్ గూడ గ్రామాల్లో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనచేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఅనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్, కందాడ నరసింహారెడ్డి, మహమ్మద్ ఖదీర్, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, చాకలి లింగం, రాములు, కుమార్, బాల్రాజ్, పంచాయతీ కార్యదర్శులు, అనిల్, శోభ రెడ్డి, అంజయ్య, అశోక్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసి లు మండల సీనియర్ నాయకులుమాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా నిర్వహించాలి.. ఎంఈఓ



పొన్నూరు జూన్ 4 .జనం రిపోర్టర్: పాఠశాలలు ప్రారంభం కాగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు ప్రభుత్వం వారు సూచించిన మెనూ ప్రకారం సుచిగా, శుభ్రతగా వండి వేడివేడిగా వడ్డించాలని మండల విద్యాశాఖ అధికారి బి1 ఆర్. చలపతిరావు అన్నారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మధ్యాహ్నం తదిపర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నోడల్ ప్రధానోపాధ్యాయులు వై ఎస్ టి.సాయి మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయుల సహకారంతో మధ్యాహ్న భోజనం సరైన ప్రమాణాలతో తయారుచేసి అందించాలని కోరారు. కార్యక్రమంలో కాకుమాను మండలం గరికపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న హెల్పర్ ఎన్ .సుజాత రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. పొన్నూరు మండలం నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలల హెల్పర్లు పాల్గొన్నారు. అనంతరం జరిగిన వంటల పోటీలలో గెలుపొందిన వారికి వివిధ కేటగిరీల ప్రకారం బహుమతులు అందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ బి2 విజయ్ భాస్కర్, ఏ శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ రమేష్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామగుండం ఎన్‌టిపిసి లో ఘణంగా జరుపుకున్న అమ్మాయి సాధికారత మిషన్ ముగింపు వేడుకలు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 04. రామగుండం ఎన్‌టిపిసి లో ఘణంగా జరుపుకున్న గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జిఇఎం) - 2025 యొక్క విజయవంతమైన ముగింపును గుర్తించారు, ఇది సమీప ప్రభుత్వ పాఠశాలల నుండి యువతులను ప్రేరేపించడానికి, ఉద్ధరించడానికి రూపొందించిన నివాస వర్క్‌షాప్. ఆర్ట్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది, అనంతరం ముఖ్య అతిథిగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయా శ్రీ హర్ష, రామగుండం, తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా, శ్రీమతి. రాఖీ సమంత, అధ్యక్షులు - దీపతి మహీలా సమితి, సెంట్రల్ ఎన్విసి సభ్యుడు బాబర్ సలీం పాషా, ఇతర ప్రముఖులు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇది అమ్మాయి సాధికారత మిషన్ యొక్క సారాన్ని సంగ్రహించింది. వర్క్‌షాప్ అంతటా చేపట్టిన విస్తృత శ్రేణి కార్యకలాపాలను అందంగా ప్రదర్శించింది, ఈ యువతుల జీవితాల్లో ఈ కార్యక్రమం విశ్వాసం, దృష్టి ప్రయోజనాన్ని ఎలా కలిగిస్తుందో వివరించారు.ఈ సందర్భంగా రత్నంలో పాల్గొనేవారు శక్తివంతమైన నృత్య ప్రదర్శనలు, కరాటే ప్రదర్శనలు, యోగా డిస్ప్లేలు, ప్రసంగాలు, బీటి బచావో, బేటి పద్దవో యొక్క శక్తివంతమైన సందేశం చుట్టూ కేంద్రీకృతమై ఉన్న ఆలోచించదగిన స్కిట్ కలిగి ఉన్న సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు. వారి ప్రదర్శనలు నిజంగా మనోజ్ఞతను జోడించాయి, దీప్తి మహీలా సమితి అధ్యక్షులు రాఖీ సమంత, ఒక ఉత్తేజకరమైన సందేశంతో ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు, బాలికలను ప్రోత్సహించారు, వారి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంతో ప్రోత్సహం అందించాలని కోరారు. యువతులు అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని, సరైన మద్దతుతో, భవిష్యత్ నాయకులు, వైద్యులు, ఐఏఎస్ అధికారులు, ఉపాధ్యాయులు, సంభాషణకర్తలు కావచ్చు అని ఆమె వివరించి చెప్పారు.తన ముఖ్య ప్రసంగంలో, 28 రోజుల రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న 120 మంది బాలికలలో సాధించిన పురోగతి, పరివర్తనపై ప్రాజెక్ట్ హెడ్ ఎన్‌టిపిసి రామగుండం తెలంగాణ అధిపతి, చందన్ కుమార్ సమంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు.మిషన్ విజయం వెనుక సామూహిక ప్రయత్నాలను అంగీకరించిన సమంత, లేడీస్ క్లబ్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, సహాయక సిబ్బంది యొక్క అచంచలమైన అంకితభావాన్ని ప్రశంసించారు. "మీ కరుణ, మార్గదర్శకత్వం, ఈ యువ మనస్సులపై నమ్మకం నిజంగా ఒక వైవిధ్యం చూపించాయి" అని ఆయన పేర్కొన్నారు.కలెక్టర్, డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, పెద్దపల్లికోయా శ్రీ హర్ష, ఎన్‌టిపిసి యొక్క ప్రశంసనీయమైన చొరవ - ది గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్) వర్క్‌షాప్ - 2025. వివిధ ప్రభావవంతమైన కార్యక్రమాల ద్వారా సమాజం యొక్క సమగ్ర అభ్యున్నతి వైపు సంస్థ యొక్క నిరంతర ప్రయత్నాలను కూడా ఆయన అంగీకరించారు.ఇందులో పాల్గొనేవారిని ఉద్దేశించి, అతను ఇలా వ్యాఖ్యానించాడు, "ఈ 28 రోజులలో నేను మీలో చూసే పరివర్తన చాలా గొప్పది. మీ కళ్ళలో విశ్వాసం, మీరు వేదికపై మిమ్మల్ని మీరు తీసుకువెళ్ళే విధానం ఈ వర్క్‌షాప్ సమయంలో ఇచ్చిన విలువైన అభ్యాసాలను ప్రతిబింబిస్తుంది. అయితే, ఇది ప్రారంభం మాత్రమే ఇంక మీరు ఉన్నతమైన స్థానంలోకి వెళ్లాలని అన్నారు.చీఫ్ గెస్ట్ ఇతర ప్రముఖులందరిచే సర్టిఫికెట్లు బాలికలందరికీ పంపిణీ చేయబడ్డాయి.ఈ వర్క్‌షాప్‌లో ఇంగ్లీష్, హిందీ, గణితం, విజ్ఞాన శాస్త్రం, కంప్యూటర్ అక్షరాస్యతతో సహా విద్యావేత్తలపై నిర్మాణాత్మక సెషన్లు ఉన్నాయి, అలాగే జీవిత నైపుణ్యాలు, నృత్యం, కరాటే, యోగా, ఆరోగ్య అవగాహనపై దృష్టి సారించిన కార్యకలాపాలు ఉన్నాయి. ప్రత్యేక నిపుణుల నేతృత్వంలోని సెషన్లు పరిశుభ్రత, పోషణ, వ్యక్తిగత భద్రత, సమయ నిర్వహణ, కెరీర్ అవగాహన వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేశాయి. సంపూర్ణ పాఠ్యాంశాలు బాలికలకు విశ్వాసాన్ని పెంపొందించడం, పరిధులను విస్తరించడం ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేకమైన నిబంధన కూడా ఉంది, ఇందులో వర్క్‌షాప్ నుండి 10 మంది అత్యుత్తమ ప్రదర్శనకారులు ఎన్‌టిపిసి టౌన్‌షిప్‌లోని పాఠశాలల్లో నమోదు చేయబడతారు, నిరంతర మద్దతు, అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని నిర్ధారిస్తారు. అన్ని విభాగాల జనరల్ మేనేజర్లు, హెడ్ ఆఫ్ హెచ్ఆర్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్స్ డి ఎం ఎస్ యొక్క సీనియర్ సభ్యులు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, సి ఐ ఎస్ సి , సిఐఎస్ఎఫ్ , అమ్మాయిలు వారి తల్లిదండ్రులు, విలేకరులు, చాలా మంది ఉద్యోగులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి 500 మందికి పైగా ప్రజలు సాక్ష్యమిచ్చారు. గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ -2025 ఎన్‌టిపిసి యొక్క సంకల్పానికి నిదర్శనంగా నిలిచింది, కానీ శక్తి గృహాలకు మాత్రమే కాకుండా, శక్తి ఆశలకు- ప్రతి అమ్మాయికి ఆమె ఎగురుతున్న రెక్కలు లభించేలా చూసుకోవాలిఅని ఉద్బోధించారు. ఎన్ టి పి సి అనేది భారతదేశం యొక్క అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ విద్యుత్ సంస్థ, ఇది దేశంలోని ప్రతి మూలను వెలిగించటానికి, అందరికీ స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి అంకితం చేయబడింది. విద్యుత్ రంగంలో నాయకుడిగా, ఎన్‌టిపిసి సమర్థవంతమైన, సరసమైన అధికారాన్ని ఉత్పత్తి చేయడానికి కట్టుబడి ఉంది, 2032 నాటికి 130 జిడబ్ల్యు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది, ప్రస్తుత వ్యవస్థాపిత 80o జిడబ్ల్యు. ఎన్‌టిపిసి రామగుండం ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది, పునరుత్పాదక శక్తిపై దృష్టి పెట్టడం ద్వారా స్థిరమైన వృద్ధిని పెంచుతుంది. ఈ స్టేషన్ ప్రస్తుతం 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ మరియు 10 మెగావాట్ల గ్రౌండ్-మౌంటెడ్ సోలార్ ప్లాంట్‌ను కలిగి ఉంది, అదనంగా 176 మెగావాట్లు అభివృద్ధిలో ఉన్నాయి.దీన్ని పూర్తి చేస్తూ, 1600 మెగావాట్ల వ్యవస్థాపిత సామర్థ్యంతో ఎన్‌టిపిసి తెలంగానా, 2 వ దశతో క్రమంగా అభివృద్ధి చెందుతోంది, ఇది గ్రిడ్‌కు మరో 2400 మెగావాట్లని జోడిస్తుంది. ఎన్‌టిపిసి రామగుండం, ఎన్‌టిపిసి తెలంగాణ కలిసి గృహాలను లైటింగ్ చేయడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థను ఉద్ధరిస్తున్నారు, స్వచ్ఛమైన శక్తి, సమగ్ర అభివృద్ధి ద్వారా స్థానిక సమాజాలను శక్తివంతం చేస్తున్నాయి.రామగుండం ఎన్‌టిపిసి లో ఘణంగా జరుపుకున్న అమ్మాయి సాధికారత మిషన్ ముగింపు వేడుకలు....



## వార్షిక కళ్యాణ మహోత్సవం అనంత లక్ష్మి సమేత శ్రీసత్యనారాయణ స్వామి వారి ఆలయంలో ఏలేశ్వరం



ఏలేశ్వరం, జూన్ 04,( జనం రిపోర్టర్):-ఏలేశ్వరం పట్టణంలోని కొలువైయున్న శ్రీ అనంత లక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో వార్షిక కళ్యాణ మహోత్సవం ఈనెల 6వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరుగునున్నట్లు అన్నవరం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.7 తేదీ శనివారం సాయంత్రం 6: 30నిమిషాలకు కళ్యాణ అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారి కల్యాణాన్ని వీక్షించి ప్రసాదములు స్వీకరించాల్సిందిగా సంబంధిత అధికారి కోరారు.

## జనసేన అధ్యక్షుల వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన సంకటి లక్ష్మణరావు.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గౌరవనీయులైన కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపు, సోదరులు అందరూ కాపు సంఘాల అందరూ కూటమి ప్రభుత్వం రైలు దగ్ధం కేసులో రైల్వే కోర్టు తీర్పుపై హైకోర్టు అప్పిలుకు వెళ్ళరాదని ఈ యొక్క విషయాన్ని డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ గారు అధికారులతో మాట్లాడి కేసు రీఓపెనింగ్ కాకుండా 869 జీవోను తీసుకొచ్చినటువంటి జనసేన అధ్యక్షులు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారికి పివిఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపిన సంకటి లక్ష్మణరావు రాష్ట్ర అధ్యక్షులు.

# ప్రజలు రాక్షస పాలనకు స్వస్తి

### ప్రజాస్వామ్య పాలనకు ఆహ్వానం పలికి

### ఏడాది అవుతున్న శుభసందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, జూన్ 04,( జనం రిపోర్టర్)కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏలేశ్వరం (మండలం) లో ప్రభుత్వ కాలేజీ మైదానం లో స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు సమక్షంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా కేక్ కట్ చేసి స్వీట్స్



పంపిణీ చేసి, ప్రజలకు, ఎన్ డి ఏ కూటమి శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలనకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్య పాలనకు ఆహ్వానం పలికి నేటితో ఏడాది అవుతున్న శుభసందర్భంగా అందరికి శుభాకాంక్షలు అన్నారు. ఐదేళ్ల వైఎస్ఆర్సిపి చీకటి పాలనకు ముగింపు పలికి నేటితో ఏడాది పూర్తి అయ్యింది అని ప్రజలు సంతోషంగా పండుగ చేసుకుంటుంటే వెన్నుపోటు దినం అంటూ వైస్సార్సీపీ నిరసన కార్యక్రమం చేయడం అత్యంత హాస్యాస్పదం అని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో స్థానిక ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలి....

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 04. జూన్ 10 వరకు రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల కోసం సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలల, కేజీబీవి ల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జూన్ 10 తర్వాత రెసిడెన్షియల్ పాఠశాలలకు పిల్లలు వస్తారని, అప్పటి వరకు హాస్టల్స్ విద్యా సంస్థల వద్ద పారిశుధ్య పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షా కాలం లో హాస్టల్స్ వద్ద నీటి నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని



అన్నారు. హాస్టల్స్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ గా అన్ని రూమ్ లలో ఫాగ్గింగ్ జరిగేలా స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో సమయం చేసుకుని పని చేయాలని కలెక్టర్ తెలిపారు.హాస్టల్స్ పరిసరాలు పిచ్చి మొక్కలు పూర్తి స్థాయిలో తొలగించాలని , పాములు, తేలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. హాస్టల్స్ బౌండరీ వాల్ వరకు పారిశుధ్య పనులు చేయాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయాలని అన్నారు . హాస్టల్ కిటికిల మెష్ పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, గోడలకు ఎక్కడైనా వాటర్ లీక్ అవుతుందో పరిశీలించాలని అన్నారు. హాస్టల్స్ సంప్ ట్యాంక్ శుభ్రం చేయాలని, పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్, ఫిల్టర్ లేదా మిషన్ భగీరథ నీరు నాణ్యతతో వస్తుందో లేదో పరిశీలించాలని అన్నారు. మిషన్ భగీరథ ఏఈ ద్వారా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి లలో త్రాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు.హాస్టల్స్ లో విద్యార్థులు చేరే ముందు అవసరమైన చర్యలు తీసుకోవాలని, హాస్టల్స్ లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, ఒక చెక్ లిస్ట్ తయారు చేసి ప్రతి అంశం పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను అందరు సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలి.....

### -డిసీపీ పెద్దపల్లి కర్ణాకర్...






రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 04. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణ లో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో గోదావరిఖని 1 టౌన్, గోదావరిఖని 2 టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని ముస్లిం, హిందూ, క్రిస్టియన్ మత పెద్దల తో శాంతి సమావేశం (పీస్ కమిటీ) ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశం కు పెద్దపల్లి డీసీపీ పి. కర్ణాకర్ ముఖ్య అతిథులు గా హాజరై హిందూ, ముస్లిం మత పెద్దలతో మాట్లాడి పోలీసుల తరుపున సూచనలు, సలహాలను తప్పకుండా పాటించాలని డీసీపీ కోరారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో హిందూ ముస్లిం సోదరులు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ముందుకు వెళుతున్నారని తెలిపారు. ఆయా మతస్తులు పండుగ సందర్భాల్లో అందరు కలిసి కుటుంబ సభ్యులుగా పాల్గొంటున్నట్లు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. బక్రీద్ సందర్భంగా పశువుల రవాణాలను అనుమతి లేకుండా వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ లేకుండా ఎటువంటి ఆవుల రవాణా చేయకూడదు. పశువుల కాళేబరాలను, పశువుల వ్యర్థాలను బయట పడేయకుండా మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసే డిస్పోజల్ వాహనాలు, కవర్ లలో మాత్రమే వేయాలి, అనుమతి లేకుండా ప్రజలకి ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాలలో పశువుల వధ చేసే వారిపై, పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొంతమంది యువత బక్రీద్ సందర్భంగా అతి ఉత్సాహంతో సోషల్ మీడియాలో వదంతులు ప్రచారం చేసి అల్లర్లు గొడవలు పాల్పడే విధంగా, కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పశువుల అక్రమ రవాణా జరిగే అవకాశం ఉండే ప్రాంతాలలో విస్తృతమైన పెట్రోలింగ్ చేయడం జరుగుతుంది అన్నారు.పశువుల అక్రమ రవాణా జరుగుతుందని కొంతమంది చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని, చట్టానికి ఎవరూ అతీతులు కాదని, తమంతట తాముగా వెళ్లి వాహనాలను ఆపడం గాని పరిశీలించడం గాని చేసి అనవసర ఉద్రిక్తతలకు కారణమైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉన్నట్లయితే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ - 100కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.మత ఘర్షణల కలిగేలాగా సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా, సోషల్ మీడియాలో మతాలను, కులాలను, ఒకరినొకరు కించపరుస్తూ గాని , లేనిపోని అబద్ధపు పుకార్లను సృష్టించి ఎవరైనా సోషల్ మీడియా లో పోస్టులు పెడితే వారిపై సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా ఉంటుంది.సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు వచ్చిన ప్రజలు అట్టి పోస్టులను చూసిన వెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తు అట్టి పోస్టుల్లో నిజానిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, సామాజిక మాధ్యమంల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని ముందుగా ఎటువంటి సమాచారం తెలిసినా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలి సూచించారు.ప్రభుత్వ నిబంధనలు ఉల్లఘించి ఆవులు, లేగదూడలను అమ్మినట్లయితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుతంగా, ఒకరితో ఒకరు కలసిమెలసి ఉండాలి, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, ప్రజా శాంతికి భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని గుర్తుంచుకోవాలి, పండుగను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలి అని అన్నారు. ఈ సమావేశంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టౌన్ ఎస్ఐ లు రమేష్, భూమేష్, ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్పై సంధ్యారాణి, హిందూ ముస్లిం క్రిస్టియన్ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## లంచం డిమాండ్ చేసిన మత్తుమందు

### డాక్టర్ మోహన్ రావు సస్పెండెడ్....-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 04. ట్యూబోక్టమి పేషేంట్ వద్ద లంచం డబ్బులు డిమాండ్ చేసిన మత్తుమందు డాక్టర్ మోహన్ రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని సామాజిక ఆసుపత్రి లో మత్తు మందు ప్రత్యేక వైద్యునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ రావు రచ్చపల్లి గ్రామానికి చెందిన పేషంట్ కొడాలి భాగ్య నుంచి ట్యూబోక్టమి నిర్వహించేందుకు, 5000 రూపాయలు లంచం డిమాండ్ చేస్తూ దొరికిపోయారని, ఆ డాక్టర్ పై పలు ఫిర్యాదులు ఇప్పటికే నమోదైన నేపథ్యంలో సదరు మత్తుమందు డాక్టర్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటాం..

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి బాటలో ఓగులాపూర్...

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ సందర్భంగా గ్రామస్తులు..




చిగురుమామిడి( జనం రిపోర్టర్):కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఓగులాపూర్ గ్రామం అభివృద్ధి బాటలో వెళుతుందని,తమ గ్రామానికి చెందిన ఎనిమిది మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న అనంతరం వారు విలేకరుల సమావేశంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు కోసం ఎన్నో రోజులు వేచి చూసామని, డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా గత ప్రభుత్వంలో నానా ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు.2009నుండి ఒగులాపూర్ గ్రామాన్ని పట్టించుకున్న వారే లేరని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీసీ రోడ్లు,ఇందిరమ్మ ఇండ్లు,రోడ్లు మంజూరు చేశారని ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చెప్పారు. అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారని ఎవరు ఆధర్య పడొద్దు అని కాంగ్రెస్ నాయకులు ధైర్యం చెప్పారు.ఓగులాపూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు



కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి చెప్పినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,బద్దం నారాయణ రెడ్డి,ఏలేటి వెంకటరెడ్డి,బద్దం అనంతరెడ్డి,బద్దం సుధాకరెడ్డి,ఇల్లందుల రాధాకృష్ణ,యేంద్ర అనిల్,బోయిని కానుకయ్య,పాలేపు నాగరాజు,లింగయ్య,ఇందిరమ్మా ఇల్లు లబ్దిదారులు కావ్వంపెల్లి లక్ష్మి,కావ్వంపెల్లి లలిత,బోయిని కృష్ణ వేణి,బూడిద చంద్రకళ,జెల్ల సరిత,యేంద్ర సారవ్వ,లొకిని రాజవ్వ,పాలేపు అరుణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేముల అశోక్ జన్మదిన సందర్భంగా

### సమతా గ్రంథాలయానికి రెండు వేల రూపాయలు విరాళం...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: జూన్ 04. ప్రముఖ సామాజిక సేవకులు, నటుడు కరోనా క్రియేషన్స్ అధినేత ,న్యూ ఇండియా పార్టీ రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు వేముల అశోక్ తన జన్మదిన సందర్భంగా సమతా గ్రంథాలయానికి 2000 రూపాయలు విరాళం ఫోన్ పే ద్వారా అందజేశారు. అనంతరం ఆయన చరవాణిలో మాట్లాడుతూ... చిన్నారులకు జ్ఞానం పెంపొందించే కథల పుస్తకాలు విద్యా సంబంధిత పుస్తకాలు కొనుగోలు చేయమని,సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లను కోరారు. వారి యొక్క అభీష్టం మేరకు పిల్లలకు సంబంధించిన అన్ని రకాల పుస్తకాలను కొనుగోలు చేసి అందుబాటులో ఉంచుతామని సమత గ్రంథాలయం నిర్వాహకురాలు దుర్గం ప్రమీల - నగేష్ తెలుపుతూ సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయం కమిటీ అందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రంథాలయానికి విరాళం ఇచ్చినందుకు వేముల అశోక్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## చలో ఎల్వోసీ శంకర టూ శారదా యాత్ర ప్రారంభించిన - వై యస్ ఆర్



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్,(జనం రిపోర్టర్):జూన్ 4.:భారత దేశ ఐక్యత,సంస్కృతిని ప్రపంచానికి తెలియజెప్పే మహోన్నత ఉద్దేశం మరియు దేశభక్తి సైనికుల పట్ల గౌరవం చాటుతూ కేరళ రాష్ట్రం నుండి కాశ్మీర్ లోని ) శారద పీఠం వరకు 100 మంది బైక్ రైడర్లు నిర్వహిస్తున్న యాత్ర ఘట్కేసర్ లోని ఆర్వీకే కు నిన్న సాయంత్రం చేరుకొని ఈ రోజు ఉదయం మరలా ప్రయాణాన్ని కొనసాగించిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి జెండా ఊపి వారితో పాటు మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ గారి నివాసానికి చేరుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి గారుఈ యాత్రను ఉద్దేశించి వైయస్సార్ గారు మాట్లాడుతు, భారత దేశ గౌరవాన్ని చాటుతు ఈ యాత్రను సాగిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారుఆపరేషన్ సిందూర్ పేరుతో తిసుకున్న నిర్ణయాలకు శత్రుదేశాలను సైతం గడ గడ లాడించిన భారత ప్రధాని నరేంద్ర మోది గారికి ప్రత్యేక ధన్యవాదాలు - వైయస్సార్ లిఉగ్రవాదులను దాదాపు 100 మందికి పైగా మట్టు పెట్టి, పాకిస్థాన్ ఆర్మిలకు నిద్ర లెకుండా చెసి ఆపరేషన్ సిందూర్ ను విజయవంతంగా నడిపిస్తున్న మన భారత సైన్య త్రివిధ దళాలకు అభినందనలు తెలియజేసిన వైయస్సార్ గారు..

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో అధికారుల నిర్లక్ష్యం...

### ఇది ప్రభుత్వ కార్యక్రమమా లేక కాంగ్రెస్ కార్యక్రమమా అంటూ

### మండల పరిషత్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని అంటున్న ప్రజలు

చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పత్రాల కార్యక్రమం నేడు అనేక వివాదాలకు కారణం అయింది మండల ప్రజల ఆవేశాలకు విమర్శలకు అసహానలకి దారి తీసింది.కార్యక్రమానికి మండల నలుమూలల గ్రామాల నుండి ప్రజలు రావడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి వచ్చిన ప్రజలకి కనీస సౌకర్యాలు కల్పించడం లో అధికారులు ఘోరంగా విఫలం అయ్యారు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా ఏర్పాటు చేయకపోగా కార్యక్రమం ఐపోయే వరకు నిల్చుని ఉండాల్సిన పరిస్థితి లో ప్రజలు ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు పూర్తి అసహనం వ్యక్తం చేయడం జరిగింది . ఇదిలా ఉండగా సంబధిత కార్యక్రమం గూర్చి వివరాలు అనగా ఎంత మంది లబ్ధిదారులు వచ్చారు ఎవరెవరికి మంజూరు పత్రాలు అందజేస్తున్నారు గ్రామలవారిగా అనే విషయాలను సంబధిత అధికారులను కోరగా వారు రాస్తే రాయండి లేదంటే లేదు అని మీడియా కి సరైన సమాచారం కూడా ఇవ్వకుండా సమాచారాన్ని దాచే ప్రయత్నం చేస్తూ ప్రభుత్వ లక్ష్యానికి గండి కొట్టే ప్రయత్నం లో అధికారులు . మండల వ్యాప్తంగా దాదాపు అన్ని ప్రభుత్వ పథకాల అమలు మండల అధికారులు ఇలా తుతూ మంత్రంగా నిర్వర్తించడం జరగడం పట్ల మండల వ్యాప్తంగా సర్వత్ర విమర్శలు తలెత్తుతున్నాయి.రైతు వేదిక అంతా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తప్ప వేరే వారు కానరాలేదు కొసమెరుపు ఏమిటి అంటే ప్రభుత్వ పథకాల మంజూరు పత్రాలను కాంగ్రెస్ నాయకులతో అక్కడున్న అధికారులు పంపినీ చేయించడం పట్ల ఇది ప్రభుత్వ పథకమా లేక కాంగ్రెస్ నాయకుల పథకమా అని అక్కడికి వచ్చిన ప్రజలు లబ్ధిదారులు ఆశ్చర్య పోయారు .ప్రభుత్వ ఇండ్లు పత్రాల మంజూరు కార్యక్రమం లో మండల అధికారులు అవలభించిన తీరు సర్వత్ర విమర్శలకు తావిచ్చింది కాబట్టి ఇలాంటి అధికారుల వ్యవహార శైలి పట్ల పై అధికారులు పరిశీలించి చర్య తీసుకోవాలి అని మండల ప్రజలు కోరడమైనది

